www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 18 డిసెంబర్ 2022

20న పి.గన్నవరంలో జాబ్ మేళా

ప్రజాశక్తి - అమలాపురం

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని విశాక, కొండేటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న పి.గన్నవరంలోని గీస్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రికను జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబుతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. విశాక పీడీ కె.లచ్చారావు మాట్లాడుతూ సుమారు 36 కంపెనీలకు సంబంధించి 2,400లకు పైగా ఉద్యోగావకాశాలు ఉన్నాయన్నారు. టెన్త్, ఇంటర్, డిప్లొమా, ఐటిఐ, డిగ్రీ చదివిన విద్యార్థులు దీనికి అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, విశాక జిల్లా మేనేజర్ జి.రమేష్, ఎపిఐఐసి డైరెక్టర్ ఉమ సుబ్బరాజు, కొండేటి ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కన్నడతోటను చుట్టుముట్టిన జ్వరాలు

రోజురోజుకు పెరుగుతున్న బాధితులు

పరిస్థితి విషమించడంతో ఇద్దరు కాకినాడ జిజిహెచ్‌కు తరలింపు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని తోటపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల కన్నడ తోట ప్రజలను జ్వరాలు చుట్టుముట్టాయి. డెంగీ, మలేరియా జ్వరాలతో ప్రజలు మంచానపట్టారు. రోజురోజుకూ ఇక్కడ జ్వరపీడితుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటి వరకూ 15 మంది వరకు జ్వరాల బారిన పడినట్టు సమాచారం. వీరిలో వీరమణి, మంగయమ్మల పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆదివిధంగా సరస్వతి, లక్ష్మీదుర్గలను వైద్యం నిమిత్తం రామచంద్రాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కొప్పిశెట్టి నాగేశ్వరరావు కుటుంబంలో సహ వారి కుటుంబాలు డెంగీబారిన పడ్డారని స్థానికులు చెబుతున్నారు. వైద్యపరీక్షలు నిర్వహిస్తే మరింత మంది బాధితులు పెరుగుతారని వారు తెలిపారు. ఇంటికి ఒక్కరు ఇద్దరు చొప్పున జ్వరాలతో బాధపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే 15 మంది వరకు ప్రయివేటు, ఇతర ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగుపర్చాలని, వైద్య శిబిరం నిర్వహించి వైద్యం అందించాలని వారు కోరుతున్నారు.

క్షీణించిన పారిశుధ్యమే కారణం?

కన్నడతోట గ్రామంలో పారిశుధ్యం క్షీణించింది. ఎక్కడికక్కడ చెత్తకుప్పలు కనిపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెత్తాచెదారం కుళ్లిపోయాయి. ఇవి దోమలు, ఈగలకు ఆవాసాలుగా మారాయని స్థానికులు చెబుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా సక్రమంగా లేకపోవడంతో పారిశుధ్యం అధ్వానంగా ఉందని వారు వాపోతున్నారు. దోమల వల్లే డెంగీ, మలేరియా జ్వరాలు విజృంభించాయని తెలిపారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్వరపీడితులు

క్రీడల ప్రారంభోత్సవంలో పాల్గొన్న సిఎండి సంతోష్‌రావు తదితరులు

క్రీడలతో ఒత్తిడి దూరం

విద్యుత్ ఉద్యోగుల క్రీడా సంబరాల్లో సిఎండి సంతోష్‌రావు

ప్రజాశక్తి - అమలాపురం

విద్యుత్ శాఖ ఉద్యోగుల విధులు నిరంతరం ఒత్తిడితో కూడుకున్నదని, క్రీడలతో ఆ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందొచ్చని ఎపిపిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష్‌రావు అన్నారు. అమలాపురం స్థానిక బాలయోగి స్టేడియంలో నిర్వహిస్తున్న 8వ ఇంటర్ డివిజన్ స్థాయి క్రీడా పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు వినియోగదారునితో స్నేహభావంతో మెలగాలన్నారు. గ్రామస్థాయిలో విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారా ప్రజల మెప్పు పొందాలన్నారు. ఆటల్లో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. క్రికెట్లో అమలాపురం డివిజన్ ఘన విజయం సాధించింది. కబడ్డీ, వాలీబాల్, షటిల్, 200మీటర్ల పరుగుపోటీలు, షార్ట్‌పుట్, కేరమ్స్, చెస్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ విభాగాలన్నింటిలో ఫైనల్ పోటీలు ఆదివారం జరుగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం వింగ్ డైరెక్టర్ ఎ. రాధిక, ఎస్ఇ వివిఎస్ఎన్.మూర్తి, ఇఇ రవికుమార్ విద్యుత్ శాఖ డిఇఇలు, ఎఇలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ పోటీల్లో భాగంగా రాజమండ్రి, రంపచోడవరం, రామచంద్రపురం, కాకినాడ డివిజన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

శనివారం సాయంత్రం వంతెన వద్ద నిలిచిపోయిన ట్రాఫిక్

మేడపాడు వంతెనపై ట్రాఫిక్ కష్టాలు

ప్రజాశక్తి - మండపేట

జడ్.మేడపాడు వంతెనపై ప్రజలు నిత్యం ట్రాఫిక్ కష్టాలను ఎదుర్కొంటున్నారు. వద్ద తరచూ ట్రాఫిక్ స్తంభించడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం సాయంత్రం 20 నిమిషాల పాటు భారీ వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులకు అవస్థలు తప్పలేదు. మండపేట, రాజమహేంద్రవరం, జెడ్.మేడపాడు, కాకినాడ రహదారులకు ప్రధానమైన ఈ జంక్షన్ ఆక్రమణలతో మరింత ఇరుకుగా మారింది. దీంతో భారీ వాహనాలు ఈ జంక్షన్ మీదుగా వెళుతున్న సమయంలో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. ఆక్రమణలు తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రయాణికులకు ఈ పాట్లు తప్పట్లేదు. అనేకమార్లు ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోవట్లేదని ప్రయాణికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి అన్నారు. శనివారం పడమర ఖండ్రికలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వైద్యులు పిఎన్ఎస్‌డి.రత్నకుమారి, జె.అనూజప్రియాంక, 104 వైద్యులు బి.ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్యసేవలు అందించారు. 124 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి నెలా 3వ శనివారం ఎఫ్‌పిసి బందం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వైద్యసేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భిణులు, వృద్ధులు, బాలింతలకు కార్యక్రమం ప్రాముఖ్యతను హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పి.శేషరత్నం, నాయకులు వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు నేల సూర్య కుమార్, హెల్త్ సూపర్‌వైజర్లు పి.సురేష్, టి.మేరీమణి, ఎంఎల్‌హెచ్‌పి ఎన్.దేవి, హెల్త్‌అసిస్టెట్లు, ఎఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రభుత్వ పథకాలపై వాలంటీర్లకు శిక్షణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రభుత్వ పథకాల అమలుపై రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్లకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి కె.రాజు మాట్లాడుతూ వాలంటీర్లు ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని ఇళ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా చూడాలని కోరారు. నెలపర్తిపాడు, ఆదివారపుపేట, కందుల పాలెం, జగన్నాయకుల పాలెం గ్రామాల వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపిడిఒ సలాట్‌రాజు, పరిపాలనాధికారి సుబ్రహ్మణ్యం, హౌసింగ్ ఎఇ గంటా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'గడప గడపకూ...' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

మంత్రి పినిపే విశ్వరూప్ ఆధ్వర్యంలో ఈనెల 19, 20, 21 తేదీల్లో వానపల్లి పాలెం, మునిపల్లి గ్రామాలలో జరిగే 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి మండల సమావేశం కోరింది. గొల్లవిల్లిలో శనివారం వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రతిపక్షాల అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని కోరారు. ఈ సమావేశంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజు, జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మానే శ్రీను, సర్పంచ్‌లు పెయ్యల రాజ్‌కుమార్, జొన్నాడ శ్రీదుర్గ, యర్రంశెట్టి రామచంద్రరావు, వైసిపి ఎస్‌సి సెల్ విభాగం మండల అధ్యక్షుడు పోతుమూడి కొండబాబు, కార్మిక విభాగం మండల అధ్యక్షుడు వీరవల్లి చినబాబు, సొసైటీల అధ్యక్షులు యు.రామాంజనేయులు, మారిశెట్టి పుండరీకాక్షుడు, నాయకులు పొగాకు శ్రీను, కాట్రు కృష్ణ, బళ్ల చంటి, సుంకర చిన్న, శీలం సూరిబాబు, జొన్నాడ చిన్ని, బడుగు జ్యోతి బాబు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఆరెంజ్ కలర్ డే

ప్రజాశక్తి - మండపేట

మండలంలోని తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్లో ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులతో ఆరెంజ్ కలర్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆరెంజ్ రంగు దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. రంగులపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా కలర్ డేస్‌ను నిర్వహిస్తున్నామని రీజినల్ ఇన్‌ఛార్జి నరేష్ తెలిపారు. విద్యార్థులందరూ ఆరెంజ్ కలర్ ఉన్న వస్తువులను ప్రదర్శించారు. వాటి పేర్లను తెలుసుకున్నారు. తమ పాఠశాలలో విద్యార్థులు అన్నింటిపై అవగాహన కలిగి ఉండడమే ధ్యేయంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాము, డీన్ అరుణ్, సి ఇన్‌ఛార్జి లీలాకష్ణ, ఉపాధ్యాయులు, ప్రైమరీ ఇన్‌ఛార్జి ఉమ పాల్గొన్నారు.

చైతన్యానికి ప్రతిరూపం అల్లూరు మూర్తిరాజు

నేడు ప్రథమ సంస్మరణ

అల్లూరి మూర్తిరాజు జీవితం అందరికీ ఆదర్శం. ఆయన స్వస్థలం ప్రస్తుతం కోనసీమ అంబేద్కర్ జిల్లాలోని సఖినేటిపల్లి. ఆయన తండ్రి అల్లూరు రామరాజు. అయితే ఆయనను అందరూ అప్పనపల్లి రామరాజు అంటారు. మూర్తిరాజు పెద్దతమ్ముడు ప్రముఖ కమ్యూనిస్టు పార్టీ నాయకులు అల్లూరు సత్యనారాయణరాజు. మూర్తిరాజుకు ఇద్దరు సోదరీమణులు, నలుగురు సోదరులు. పెద్ద కొడుకైన మూర్తిరాజు చిన్నవయసులోనే తల్లిదండ్రులకు ఆసరాగా ఉంటూ చదువుకున్నారు. అల్లూరు సత్యనారాయణ కమ్యూనిస్టు నేతగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తూ ఆర్థికంగానూ ఎంతో తోడ్పాటునందించారు. మూర్తిరాజుకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. ఇటు తల్లిదండ్రులు, సోదరులు నలుగురు, ఒక సోదరి చనిపోయినా తమ్ముళ్ల పిల్లలందరికీ పెద్దదిక్కుగా నిలిచి అండగా ఆదుకున్నారు. మూర్తిరాజుకు మూఢనమ్మకాలు లేవు. పూజలు చేసేవారు కాదు. ఎప్పుడూ మెడిటేషన్ చేసేవారు. జేబులో ఒక రూపాయి కూడా ఉంచుకునేవారు కాదు. నిస్వార్థ త్యాగధనుడు మూర్తిరాజు. తమ్ముడు అల్లూరు సత్యనారాయణ పార్టీ బాధ్యతలతో పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో 30 సంవత్సరాలు నివశించిన కాలంలో మూర్తిరాజు సఖినేటిపల్లి నుంచి ప్రతినెలా వచ్చి తమ్ముడు ఆర్థిక విషయాలు వగైరా, అవసరాలు తెలుసుకుని బియ్యం, వంట సరుకులు పాలకొల్లు చేర్చేవారు. ఆ తండ్రీకొడుకుల ఆదరణతోనే అల్లూరు సత్యనారాయణ ఏ ఇబ్బందులూ లేకుండా బాధ్యతల రీత్యా 1994లో హైదరాబాద్ రాగలిగారు. ఆ అన్నదమ్ముల అనుబంధం ఎనలేనిది. అల్లూరు సత్యనారాయణ 2014 జులై నాలుగో తేదీన కన్నుమూసిన సమయంలో మూర్తిరాజు మౌనంగా కూర్చుండిపోయారు. చివరకు 96 సంవత్సరాల వయస్సులో మూర్తిరాజు 2021 డిసెంబర్ 18న కన్నుమూశారు. తండ్రికి వారసులుగా వారి బిడ్డలు ధన్యులు. నిరంతరం వారి స్మృతులతో..

-అల్లూరి మన్మోహిని

జీవామృతం తయారీపై అవగాహన

ప్రజాశక్తి - కొత్తపేట

ద్రవ జీవామృతాన్ని తయారు చేసుకుని మొక్కలకు వాడటం వలన ప్రస్తుత కాలంలో ప్రజలను పీడిస్తున్న క్యాన్సర్ లాంటి రోగాలకు దూరంగా ఉంగొచ్చని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రసాద్ అన్నారు. బిళ్లకుర్రు నల్లావారిపేటలోని రైతులు జీవామృతం తయారీపై శిక్షణ ఇచ్చారు. బెల్లం1/2, శెనగపిండి 1/2, నాటు ఆవు మూత్రం10 లీటర్లు, ఆవు పేడ10 కేజీలు, నీరు150 లీటర్లు వీటన్నింటినీ ఒకటి తర్వాత ఒకటి వేసి సవ్య దిశలో కలపాలన్నారు. బెల్లానికి బదులుగా పాడైపోయిన అరటి పళ్లు, బొప్పాయి వేసుకోవచ్చని తెలిపారు. ఈ మిశ్రమాన్ని 4 రోజుల వరకు మురగబెట్టి మొక్క సైజును బట్టి మొదలు భాగంలో వేసుకోవాలన్నారు. దీని వల్ల మొక్క ఆరోగ్యకరంగా పెరుగుతుందన్నారు. ఆరోగ్యకరమైన ఉత్పత్తులు వస్తాయన్నారు. తక్కువ ఖర్చుతో ప్రకతి వ్యవసాయం చేయవచ్చునని సూచించారు ఈ కార్యక్రమంలో వై.వెంకటేశ్వరరావు, కముజు అరుణకుమారి, కముజు వెంకటలక్ష్మి, మాదే సునీత తదితరులు పాల్గొన్నారు.

మూడు వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని తోటపేటలో శనివారం 3వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఇక్కడ విజయదుర్గ అమ్మవారి 24వ వార్షికోత్సవం సందర్భంగా కుంబాభిషేకం నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దవులూరి సత్తిబాబు, శివప్రసాద్, దవులూరు శ్రీను, కోటిపల్లి అబ్బు, వాసంశెట్టి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'జిన్నూరి'కి సత్కారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యునిగా నియమితులైన జిన్నూరి వెంకటేశ్వరరావును వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజు, జడ్‌పిటిసి సభ్యులు జి.సంపదరావు, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కె.చిన్నవరాజు, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షుడు పి.అప్పారావు, జిల్లా సాధన సమితి మండల కన్వీనర్ కె.బాబులు, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మానే శ్రీను, సర్పంచ్‌లు పి.రాజ్‌కుమార్, జె.శ్రీదుర్గ, వై.రామచంద్రరావు, వైసిపి ఎస్‌సి సెల్ విభాగం మండల అధ్యక్షుడు పి.కొండబాబు, కార్మిక విభాగం మండల అధ్యక్షుడు వి.చినబాబు, సొసైటీల అధ్యక్షులు యు.రామాంజనేయులు, ఎం.పుండరీకాక్షుడు తదితరులు ఉన్నారు.

ఘనంగా నందెపు పుట్టినరోజు

ప్రజాశక్తి - అయినవిల్లి

మెట్రోకేమి అధినేత నందెపు వెంకటేశ్వరరావు పుట్టిన రోజును శనివారం అమలాపురం పట్టణంలో గంధం పల్లంరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిసి సాధికార సమితి ఎంబిసి రాష్ట్ర కన్వీనర్ పి.రమేష్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పట్టణంలోని పలువురు నాయకులు పాలొన్నారు.

కామరాజు కుటుంబానికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - కపిలేశ్వపురం

మండలంలోని వల్లూరులో ఇటీవల మతి చెందిన వల్లూరి కామరాజు కుటుంబ సభ్యులను మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట వల్లూరు గ్రామ నాయకులు ఉన్నారు.

కేశవరంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - మండపేట

మండలంలోని కేశవరంలో శనిఆవరం టిడిపి అధ్యక్షులు కర్రి తాతారావు అధ్యక్షతన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేకపోవడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గంలో దాదాపుగా రోడ్లు పాడైపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యాపారస్తులు పన్నులు కట్టలేక నష్టాలతో సతమతమవుతున్నారన్నారు. ఇదే విధానంతో ప్రభుత్వం నడిస్తే భవిష్యత్తులో పేదలు జీవించే పరిస్థితే ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెదపాటి సత్యనారాయణమూర్తి, కంటిపూడి శ్రీను, వై.బాబ్జి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మండపేట పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు తదితరులు పాలొగ్గన్నారు.

వాలంటీర్లకు నియామక పత్రాల అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంకలో నూతనంగా ఎంపికైన వాలంటీర్లు పాలూరి దుర్గాప్రసాద్, గల్ల ధనలక్ష్మిలకు కార్యదర్శి యు.రేణుక సమక్షంలో సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ శనివారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విధి విధానాలు పాటిస్తూ లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దొండపాటి చంటి, గుమస్తా సూరిబాబు, మోటూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రభుత్వం వైఖరిని, వైపల్యాలను ప్రతి టిడిపి కార్యకర్త ప్రజలకు వివరించాలని ఆ పార్టీ పార్లమెంటు అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ కోరారు. పుల్లేటికుర్రులో శనివారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందన్నారు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. ధరలు పెరగడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పబ్బినీడి రాంబాబు, నాయకులు ఆకుల సూరిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాన్ని అందిస్తున్న సత్యనారాయణ

ఎంఎంసి డైరెక్టర్‌గా పెట్టా శేషారత్నం

ప్రజాశక్తి - అయినవిల్లి

అంబాజీపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటి డైరెక్టర్‌గా అయినవిల్లి మండలంలోని పొట్టిలంకకు చెందిన పెట్టా శేషారత్నంను నియమితులయ్యారు. ఆదివారం మార్కెట్ కమిటీ మెంబర్‌గా ఆమె ప్రమాణస్వీకరం చేయనున్నారు. ఈ సందర్భంగా శేషారత్నం, ఆమె భర్త జగన్‌కు మండలంలోని పలువురు వైసిపి నాయకులు శుభాకాంక్షతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మార్కెట్ మెంబర్‌గా అవకాశం కల్పించిన ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో బాధ్యతగా ఉండి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

భర్త జగన్‌తో శేషారత్నం

నరసింహమూర్తి సర్పంచ్ గుణ్ణం సాయం

ప్రజాశక్తి - ఆలమూరు

మధుమేహం బాధితుడు ఆలమూరుకు చెందిన ఫీల్డ్ లేబర్ సొసైటీ అధ్యక్షుడు యాళ్ల అనసూయ నరసింహమూర్తికి గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆర్థిక సాయం అందించారు. మధుమేహం కారణంగా నరసింహమూర్తి కుడి కాలి పాదం భాగాన్ని శస్త్ర చికిత్స చేసి వైద్యులు తొలగించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ రాంబాబు నరసింహమూర్తి కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట పెదపల్ల సొసైటీ అధ్యక్షులు ఎన్.వెంకటరాయుడు, ఆలమూరు సొసైటీ అధ్యక్షులు వైట్ల సత్యనారాయణమూర్తి ఉన్నారు.

జగనన్న ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలి

రామచంద్రపురం : జగనన్న కాలనీలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులను నిర్మాణాలు త్వరగా పూర్తిచేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి కాకి రాజు విజ్ఞప్తి చేశారు ఆయన శనివారం రామచంద్రపురం మండలంలోని ఎరుపల్లి గ్రామంలో జగనన్న కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులంతా వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలన్నారు. అధిక శాతం లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేశారని మిగిలిన వారు కూడా త్వరగా ఇల్లు నిర్మించుకోవాలన్నారు. దీని కోసం మండల స్థాయి అధికారులు, వాలంటీర్లు కషి చేయాలని సూచించారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సెలట్‌రాజు, హౌసింగ్ ఎఇ జి.రామకృష్ణ, పంచాయతీ రాజ్ ఎఇ ఏసురత్నం పాల్గొన్నారు.

20న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - మండపేట

స్థానిక మారేడుబాక రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 20న డిస్ట్రిట్ ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నారని వైస్ ప్రిన్సిపల్ ఎ.ఆనందరావు తెలిపారు. శనివారం కళాశాలలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. 7వ తరగతి నుంచి పీజీ అర్హత కల్గిన అభ్యర్థులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనొచ్చన్నారు. అభ్యర్థులు https://tinyuri.com/mdp_kosmd_apssdc లింక్ ద్వారా లేదా 9642012265, 7993217981 నెంబర్లకు కాల్ చేసి నమోదు చేసుకోవాలన్నారు.

కార్టూ'నిజం'

ఆరోగ్య కేంద్రం పనుల పరిశీలన

ప్రజాశక్తి - మండపేట

మండలంలోని ద్వారపూడిలో నాడు-నేడు నిధులు రూ.1.50కోట్లతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను ఎంపిపి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండమట్ల శ్రీనివాసు, ద్వారపూడి ఉపసర్పంచ్ తులా శేషారావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం నూతన ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తుందన్నారు. అంతేకాకుండా కేశవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోను అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటివరకు 95 శాతం పనులు పూర్తయని మరో అయిదు శాతం పనులను జనవరి నెలాఖరునాటికి పూర్తి చేస్తామన్నారు. వీరి వెంట వైసిపి సీనియర్ నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, తోరం శ్రీను తదితరులున్నారు.

ఆరోగ్యకేంద్రంలో ఎంపిపి శ్రీనివాస్ తదితరులు

రబీలో సన్నాలు సాగు మేలు

ప్రజాశక్తి - ఆలమూరు

రబీలో సన్నాలు వరి రకం సాగుతో మేలు కలుగుతుందని ఇన్‌ఛార్జి జిల్లా వ్యవసాయ అధికారి బి.దేవి అన్నారు. మండలంలోని చొప్పెల్ల పరిధిలోని రైతులకు ప్రకతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ఆమె హాజరై మాట్లాడారు. సన్నాలు పంటకు మార్కెట్ ధరకు 15 శాతం అధిక ధర ఇచ్చి ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేస్తారని తెలిపారు. దీన్ని గమనంలో ఉంచుకుని రైతులందరూ లాభసాటి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. సన్నాలు వరి రకం సాగు కోసం అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా రైతుల అడిగిన పలు అనుమానాలను ఆమె నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అధికారులు అర్జున్, శ్రీను, సూర్యావతి, రైతులు యర్రంశెట్టి శ్రీనివాస్, తోరాటి పెంటయ్య, తోరాటి నాగబాబు, అనసూరి నాగబాబు, డి.వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

దీక్షలకు మద్దతు తెలుపుతున్న మాజీ ఎంపి హర్ష కుమార్

22లోగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలం సుంకరపాలెం బైపాస్‌లో సాయిచంద్ర కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 22వ తేదీ లోపు యథాస్థానంలో ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో 23న ఛలో సుంకరపాలెం పిలుపునిచ్చి ఆందోళన ఉధృతం చేస్తామని మాజీ ఎంపీ జివి హర్ష కుమార్ హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్వహిస్తున్న రిలే దీక్షా శిబిరాన్ని హర్షకుమార్ శనివారం తన మద్దతు దారులతో కలిసి సందర్శించి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ పోరం బోకుగా ఉన్న స్థలాల్లో అన్ని కులాలు కలిసి ఏర్పాటు చేసుకున్న అంబే ద్కర్ విగ్రహాన్ని తొలగించటం దారుణమన్నారు. ప్రతిచోట రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేసినా పట్టించుకోని అధికారులు అంబేద్కర్ విగ్రహం తొలగించడాన్ని ఆయన తప్పు పట్టారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ కలుగ జేసుకుని విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, జక్కల ప్రసాద్ బాబు వడ్డీ ఏడుకొండలు దడాల బుజ్జిబాబు, డి.అదృష్టదీపుడు, విప్పర్తి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దీక్షలకు పూలే వేదిక మద్దతు

రిలే నిరాహార దీక్షలకు పూలే ప్రజా చైతన్య వేదిక అధ్యక్షులు చీకట్ల నాగేశ్వరరావు మద్దతు తెలిపి మాట్లాడారు. 2019లో సామాజిక స్థలంలో ఎటువంటి కట్టడాలు చేయరాదని బోర్డులు ఏర్పాటు చేయగా 2016లో హౌసింగ్ పట్టా ఏ విధంగా ఇచ్చారని ప్రశ్నించారు. తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి యథా స్థానంలో ప్రతిష్ఠించాలని ఆయన డిమాండ్ చేశారు. శిబిరంలో వేదిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సామాజిక స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తాం : తహశీల్దార్

సుంకరపాలెం సాయిచంద్ర కాలనీలో సామాజిక స్థలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తహశీల్దార్ పోతురాజు తెలిపారు. శనివారం దీక్షా శిబిరాన్ని సందర్శించిన అనంతరం తహశీల్దార్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. వివాదాస్పదమైన స్థలం మాగాపు సుగుణవతికి చెందిన పట్టా భూమి అని ఆయన తెలిపారు. 2016లో ఆమెకు పొజిషన్ పట్టా ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్థానికుల డిమాండ్ మేరకు అంబేద్కర్ విగ్రహాన్ని అనువైన సామాజిక స్థలంలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసు కుంటామని ఆయన స్పష్టం చేశారు. ఆందోళనకారులు చేసిన ఫిర్యాదుపై విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు.

ముగిసిన క్లీన్ పెద్దాపురం వారోత్సవాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించిన క్లీన్ ఆంధ్రప్రదేశ్ - క్లీన్ సిటీ అవగాహనా కార్యక్రమాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ సెంటర్లో విద్యార్థులు పచ్చదనం- పరిశుభ్రత వంటి అంశాలపై వీధి నాటికలు, కళారూపాలు ప్రదర్శించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్‌లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, పారిశుధ్య కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతుల కన్నీళ్లు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

తుపాను కారణంగా కురిసిన వర్షాల కారణంగా ఉమ్మడి జిల్లాలో ధాన్యం తడిచిపోయింది. దీంతో సాగు చివరి దశలో రైతులు నష్టాలు తప్పలేదు. తుఫాను హెచ్చరిక నేపథ్యంలో రైతులు బరకాలు కప్పి తమ దిగుబడులను కాపాడుకునేందుకు చేసిన ప్రయత్నం విఫలమైంది. పంట దిగుబడులు ఒబ్బిడి చేసుకునేందుకు అధికార యంత్రాంగం సౌకర్యాలు కల్పించలేక పోవటం, బరకాలు పూర్తి స్థాయిలో లేక పోవటంతో అనేక చోట్ల ధాన్యం తడిచిముద్దయిందని రైతులు వాపోతున్నారు. కొన్ని చోట్ల బరకాలు కప్పినా ఫలితం లేకపోయింది. ప్రధానంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. సుమారుగా 1200 ఎకరాల్లో వరిచేల పనలు తడిసిపోయినట్లు తెలుస్తోంది. అదే విధంగా మరో 10 వేల ఎకరాల్లో పంట సిద్ధమైన చేలల్లో నీరు చేరి పంట మునిగింది. తూర్పుగోదావరి జిల్లాలోనూ ఇబ్బందులు తప్పలేదు. పంట దిగుబడులలో అధికారులు కేవలం 50 శాతానికి మించలేదు. కోతలు పూర్తయినప్పటికీ ధాన్యం కళ్ళాలలోనే ఉండటంతో వర్షానికి తడిచిపోయింది. కాకినాడలో 65 శాతం కొనుగోలు పూర్తయింది. మిగిలిన 75 వేట టన్నుల ధాన్యం కళ్లాల్లోనే ఉండటంతో ఇబ్బందులు తప్పలేదు. మొలకెత్తిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

వైద్య రంగానికి నకిలీ మకిలి

జిల్లాలో వైద్య రంగానికి నకిలీ.. మకిలీ అంటుకుంది. డూప్లికేట్ సర్టిఫికెట్లతో గత నాలుగేళ్లుగా రాజమహేంద్రవరంలో వైద్యం చేస్తున్న ఓ నకిలీ వైద్యుని గుట్టు రట్టయింది. దీంతో ఈ వార్త రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. జిల్లాలో అధికార యంత్రాంగం పనితీరుకు కొలబద్దగా మారింది. ఐఎంఎ చొరవతో ప్రభుత్వ ఉన్నతాధికారులు నిర్వహించిన తనిఖీలలో వి. రాజశేఖర్ అనే వైద్యుడు అర్హత లేకుండా వైద్యం చేస్తున్నారని గుర్తించారు. విజయవాడకు చెందిన డాక్టర్ డి. రాజశేఖర్ అనే వ్యక్తి తన ఐడి కార్డుతో రాజమహేంద్రవరంలో ఎవరో వైద్యం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో ఐఎంఎ అధికారులు చేపట్టిన విచారణలో తీగ లాగితే డొంక కదిలిన చందంగా వైద్య రంగంలో అక్రమాలు ఒకొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అధికారుల గణాంకాల ప్రకారం కొత్తగా ఏర్పడిన తూర్పుగోదావరి జిల్లాలో ల్యాబరేటరీలు, మల్టీ, సూపర్ స్పెషాలిటీలు ఆస్పత్రులు అన్నీ కలిపి కేవలం 315 మాత్రమే ఉన్నట్లు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో ఈ సంఖ్యకు రెట్టింపు సంఖ్యలో ఆస్పత్రులు ఉన్నాయి. ఈ నెల 20వ తేదీ వరకూ జరిగే తనిఖీలలో మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలున్నాయని తెలుస్తోంది.

చలి... పులి..

జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోవటంతో వణుకు మొదలైంది. ఉదయం.. సాయంత్రం వేళల్లో పొగ మంచు కమ్మేస్తోంది. సాయంత్రం మొదలైన మంచు ఉదయం 8 గంటల వరకూ వీడటంలేదు.గాలిలో తేమ శాతం అధికంగా ఉంటంతో శ్వాసకోశ వ్యాధి గ్రస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో వైపు చర్మం పొడిబారి సంబంధిన సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గతంలో కోవిడ్ నుంచి కోలుకున్న వారు ఇబ్బందులు పడుతు న్నారు. ఆస్తమా, బ్రాంకైటిస్, నిమోనియా వ్యాధిగ్రస్తులు తీవ్రత మరింత పెరిగింది. అయితే శరీరానికి వెచ్చదనం కల్గించే దుస్తులు ధరించటం, శరీరానికి కావల్సిన స్థాయిలో త్రాగునీరు తీసుకోవటం వంటి చిన్న చిన్న జాగ్రత్తలతో ఇబ్బందులను అధిగమించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా పొగత్రాగేవారికి బ్రాంకైటిస్ వచ్చే ప్రమాదం ఉందని వీలైనంత వరకూ దూరంగా ఉంటే మంచిదని హెచ్చరిస్తున్నారు.

కదం తొక్కిన ఆశా వర్కర్లు

అధికారుల వేధింపులు, రాజకీయ నాయకుల ఒత్తిళ్లను అరికట్టాలని, తమ సమస్యలను పరిష్కరించటంతో పాటు డిమాండ్లు నెరవేర్చాలని చేపట్టిన ఆందోళనలు విజయవంతం అయ్యాయి. కరోనా విపత్కర పరిస్థితులలో సైతం ఆశా వర్కర్లు ప్రజలు అందించిన సేవలు విదితమే. తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి కరోనా పరీక్షలు చేసి రోగులను గుర్తించి వైద్యసహాయం అందించారు. ఈ నేపథ్యంలో కరోనా సోకి మృతి చెందిన వారికి ఇప్పటికీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగంలో అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకు వెళ్లటంలో ఆశా కార్మికులు కీలకంగా పని చేస్తున్నారు. అటువంటి వారికి ఉద్యోగ భద్రత కల్పించడం, కనీస వేతనాలు సైతం అమలు చేయటంలో నిర్లక్ష్యం వెంటాడుతోంది. పాలకుల వైఖరికి వ్యతిరేకంగా ఆందోళనల రూపంలో జిల్లాలో వందలాది మంది ఆశా కార్మికులు ప్రధాన కూడళ్లలో తమ నిరసన గళం వినిపించారు.

కళాజాతాలో మాట్లాడుతున్న ఎఎస్‌పి శ్రీనివాస్

సారా నిర్మూలనపై కళాజాతా

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

కొండేవరం శివారు శొంఠి వారి పాకల్లో శనివారం సారా రహిత గ్రామాలుగా తీర్చి దిద్దడానికి ప్రజల్లో చైతన్యం కల్పించడానికి అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు కళాజాత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సారా వ్యాపారం వదిలి పరివర్తనం చెందిన వారికి కలెక్టర్‌తో మాట్లాడి డిఆర్‌డిఎ ద్వారా 60 మందికి పైగా రుణాలు అందించామన్నారు. జిల్లాలో ఐదుగురిని గుర్తించి వారికి ఉద్యోగ కల్పనా కల్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. సారా నిర్మూలనకు ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు.

టిడిపి నాయకులతో పాదయాత్ర చేస్తున్న వరుపుల రాజా

రోడ్డు నిర్మాణం కోరుతూ పాదయాత్ర

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు మండలంలో శిథిలావ్యవస్థకు చేరుకున్న రోడ్లను పునర్నిర్మించా లని కోరుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వరుపుల రాజా ఆధ్వర్యంలో శనివారం టిడిపి శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించడం ప్రమాదభరితంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాద యాత్ర ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామం నుండి శరభవరం వరకు ఏడు కిలోమీటర్ల మేర కొనసాగింది. పాదయాత్రలో మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామర్లకోట ఇన్‌చార్జి ఎంపిడిఒగా సాయిబాబు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట ఇన్‌చార్జి ఎంపిడిఒగా ఎంపిడిఒ కార్యాలయం ఎఒగా విధులు నిర్వహిస్తున్న విప్పర్తి వీర సాయిబాబును జిల్లా పరిషత్ సిఇఒ సత్యనారాయణ నియమించారు. ఈ మేరకు శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపిడిఒగా ఎఒ సాయిబాబు పదవీ బాధ్యతలను చేపట్టారు. ప్రస్తుత ఎంపి డిఒ డి.శ్రీలలి సెలవులో ఉన్నారు. దాంతో పరిపాలన పరమైన ఇబ్బందులు తలెత్తడంతో ఎఒగా బాధ్యతలు నిర్వహిస్తున్న సాయిబాబును ఇన్‌చార్జిగా నియమించారు. సామర్లకోట మండలపరిషత్ ఇఒపిఆర్డీగా పనిచేస్తున్న హిమా మహేశ్వరిని ఇప్పటికే పెద్దాపురం ఇన్‌చార్జి ఎంపిడిఒగా నియమించగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఉప సర్పంచ్ గొల్లపల్లిని పరామర్శిస్తున్న తోట రాంజీ

ఉప సర్పంచ్ గొల్లపల్లికి రాంజీ పరామర్శ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వెంకటకృష్ణరాయపురం గ్రామ ఉపసర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వరరావును మాజీ మంత్రి తోట నరసింహం తనయుడు తోట రాంజీ శనివారం కాకినాడ అమత హాస్పిటల్ లో ఉన్న సర్వేశ్వరరావు పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉప సర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వరరావుతోట రాంజీ సర్వేశ్వర రావును పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా అమత హాస్పిటల్ సిబ్బందితో సర్వేశ్వరరావు ఆరోగ్య పరిస్థితి పై మాట్లాడారు.

ఉత్తమ ఫలితాలతో 'ఎస్‌ఆర్‌ఆర్' విద్యార్థులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎస్‌ఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు 2022 లో జరిగిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ 4వ సెమిస్టర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ విఎస్ చక్రవర్తి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ బిఎస్‌సిలో బి.అఖిలాండేశ్వరి 9.5 గ్రేడ్ మార్కులు, ఎం పూజిత వీరస్రావ్య 9.2 గ్రేడ్ మార్కులు సాధించారన్నారు. అలాగే బి కామ్ కంప్యూటర్స్‌లో ఎన్.లక్ష్మీ దుర్గ 8.46 గ్రేడ్ మార్కులు సాధించారన్నారు. ఎక్కువమంది విద్యార్థులు 9 కంటే ఎక్కువ గ్రేడ్ పాయింట్లు సాధించారన్నారు. బిఎస్‌సిలో 60 శాతం మంది, బీకాంలో 57 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. విద్యార్థులను కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ మూర్తి, ప్రిన్సిపాల్ చక్రవర్తి, కళాశాల డైరెక్టర్లు అభినందించారు.

వ్యవసాయ పనులు ముమ్మరం

ప్రజాశక్తి - మండపేట

రబీ సీజన్‌కు సంబంధించి వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దమ్ములు, ఆకుమడుల పనుల్లో రైతులు బిజీగా ఉన్నారు. జిల్లాలో 1,93,238 ఎకరాల్లో వరి సాగు చేయడానికి రైతులు సన్నద్ధమైనట్లు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కాకి నాగేశ్వరరావు తెలిపారు. డిసెంబర్ నెలాఖరు నాటికి వరి నాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. దీని వల్ల మార్చి నెలాఖరు నాటికి వరి కోతలు పూర్తి చేయవచ్చన్నారు. అంతేకాకుండా మూడో పంటగా అపరాలు సాగు చేయడానికి వీలుంటుందన్నారు. మురుగుదమ్ములు చేయడం వల్ల అప్పటి వరకూ చేలో పెరిగిన కలుపు మొక్కలు, పిచ్చిమొక్కలన్నీ కుళ్లి నాట్లు వేసే సమయానికి ఎరువుగా తయారవుతుందన్నారు. కలుపు శాతం అధికంగా ఉన్న చేలల్లో మురుగుదమ్ము ఒక సాలు వేసిన తరువాత సూపర్‌ను వేస్తే అవి కుళ్లి సేంద్రియ ఎరువుగా మారి పటకు ఎక్కువ పోషకాలు అందుతాయని వివరించారు. వరి సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలన్నారు. వారి సలహాలు, సూచనలతో పెట్టుబడులు తగ్గించుకుని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించొచ్చన్నారు.

లారీ బోల్తా : డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం నీలాద్రి రావుపేట పరిధిలో పంట పొలాలకు వెళ్ళే దారిలో సుద్ధ క్వారీ లారీ అదుపు తప్పి పంట పొలంలోకి బోల్తా పడింది. ఈ సంఘటనలో లారీలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ విషయమై గండేపల్లి పోలీస్ స్టేషన్లో ఎటువంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆలమూరు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శనివారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఈ వివరాలను ఎస్ఐ ఎస్.శివప్రసాద్ వెల్లడించారు. ఈనెల 11న గుర్తు తెలియని వ్యక్తి మూలస్థానం దుర్గమ్మ గుడి వద్ద జరిగిన లారీ ప్రమాదంలో గాయపడ్డాడు. అతనిని 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి అక్కడే చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతుని వివారాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు. మృతునికి 35 ఏళ్ల వయస్సు ఉంటుందన్నారు. రామనీలం రంగు ఫుల్ హాండ్స్ షర్ట్, నీలి రంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడని, ప్రమాదానికి మూడు రోజుల నుంచి మూలస్థానం సెంటర్ వద్ద మతిస్థిమితం లేనివాడిగా తిరిగుగూ కనిపించినట్టు స్థానికులు తెలిపారన్నారు. హిందీలో మాట్లాడుతూ ఉండేవాడన్నారు. ఆచూకీ తెలిసిన వారు 9440904849కు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

లారీ ఢీకొని వృద్ధుని మరణం

ప్రజాశక్తి-నిడదవోలు

మండలంలోని శెట్టిపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో క్వారీ లారీ ఢీకొని వృద్ధుడు మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ నాగరాజు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం శెట్టిపేట గ్రామానికి చెందిన చిన్నం సుబ్బారావు (76) సైకిల్‌పై శనివారం ఉదయం నిడదవోలు మార్కెట్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా బ్రిడ్జి సమీపంలో వెనుక నుంచి తాడేపల్లిగూడెం వైపు వెళుతున్న క్వారీ లారీ ఢీకొట్టింది. దీంతో సుబ్బారావు తల సుజ్జునుజ్జయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. వృద్ధుని కుమారుడు భాస్కరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సలహా మండలి చైర్మన్

రైతులు బయో కల్చర్‌కు మారాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

బయో కల్చర్ వ్యవసాయం ద్వారా ప్రకృతిలో కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా, రైతులు నాణ్యమైన ఆహారాన్ని పండించుకోవచ్చునివ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు అన్నారు. శనివారం వెలుగు కార్యాలయ భవనంలో రైతులకు నిర్వహించిన బయో కల్చర్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. బయో కల్చర్ వ్యవసాయం తాను స్వయంగా పాటిస్తూ దిగుబడి పొందుతున్నానన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లేలా సిబ్బంది రైతులను చైతన్యపరచాలన్నారు. రైతులు తమ వ్యవసాయ భూముల్లో కొంతమేర ప్రకతి వ్యవసాయానికి కేటాయించాలని, తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని చెప్పారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా భూమి బలాన్ని పెంపొందించడానికి రైతులు జీవన ఎరువులను పొలంలో ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుధాకర్, రైతులు ముళ్లపూడి అమితానంద మురళి, కుడప నారాయణరావు, కుడప దొరయ్య, కుడప రమేష్, కొరాతు సత్యనారాయణ, మండల రైతులు, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి ఎం.విశ్వాసరావు, సబ్ డివిజన్ యాంకర్ భవాని, డిజిటల్ సురేష్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ భరత్

రాష్ట్రంపై వివక్ష చూపుతున్న కేంద్రం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

దేశంలో ఏ రాష్ట్రంపైనా చూపని వివక్ష, నిర్లక్ష్యాన్ని రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చూపిస్తోందని, ఇది చాలా శోచనీయమని వైసిపి పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక వివిఎల్.పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ భరత్ మాట్లాడారు. రెండు వారాలుగా నిర్వహించిన లోక్‌సభ, శీతాకాల సమావేశాల్లో ఎపి అభివృద్ధి, రావలసిన నిధులు, ప్రత్యేక హోదా, ప్రత్యేక నిధులు తదితర అంశాలపై ప్రస్తావించిన విషయాలను ఎంపీ భరత్ వివరించారు. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో కేంద్రం కావాలనే కుంటి సాకులు చూపిస్తున్నట్టు ఉందన్నారు. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వలేదంటున్న కేంద్రం దానికి గల కారణాలను పరిశీలించడం లేదన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వంలో 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు, అవి ఏ విధంగా దుర్వినియోగం అయ్యాయో అప్పటి టిడిపి ప్రభుత్వాన్ని, ఆ పార్టీ నేతలను ప్రశ్నిస్తే తెలుస్తుందన్నారు. ఎపికి ప్రత్యేక హోదా, నిధులు ఇవ్వని కేంద్ర ప్రభుత్వం మరి 15వ ఆర్థిక సంఘం సిఫార్సులను ఎందుకు అమలు చేయలేకపోతోందని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూ హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో తహశీల్దారు కార్యాలయంలో జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా తహశీల్దారు ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలోని సర్వేయర్లు విఆర్వోలకు అవగాహన పరిశీలన ఏర్పాటు చేశారు ఈ సదస్సులో తాహశీల్దార్ మాట్లాడుతూ భూహక్కు దారులను గుర్తించుట రికార్డులను సరిచేయుట ప్రభుత్వ భూములను అసైన్మెంట్ భూములను ఆక్రమణలను గురించి రికార్డులలోనమోదు భూ యజమాని గుర్తింపు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో రీ సర్వే డి టి ఆనంద్ వీఆర్వోలు మండల సచివాలయం సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

రాజానగరం : మండలంలో కొత్త వెలుగుబంద గ్రామంలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఒక బాలుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మరుకుర్తి దుర్గా విశ్వేశ్వరరావు మోటారు సైకిల్‌పై వెలుతుండగా ఒక వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తలించగా మృతి చెందాడు. బాలుడు పదో తరగతి చదువుతున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
E.P. No.49/2022 in O.S.No.1205/2021
Between:
మేడిశెట్టి మనోజ్‌కుమార్ ...DHr
మరియు
అడపా ఉమా శంకర్ ...JDr
To: అడపా ఉమా శంకర్, S/o. సుధాకర్, వయస్సు 24 సంIIలు, సేల్స్ & సర్వీస్ బిజినెస్, R/o. డో.నెం.1-1ఎ-1/ఎ, కొండయ్యపాలెం, మిలటరీ రోడ్, అయ్యప్పగుడి ప్రక్కన, కాకినాడ
పై నెంబరు అమలు గ్రంథములో DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను JDr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు ఆర్డర్-21, రూల్-37 CPC నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.06-01-2023వ తేదీన వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 నిIIలకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ వాదన తెలియపర్చు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం).
పితాని శ్రీదేవి
DHr తరపు అడ్వకేట్
కాకినాడ, సెల్: 9000366667

అధికారులు అంకితభావంతో పని చేయాలి

ప్రజాశక్తి-గోపాలపురం

అధికారులు అంకితభావంతో పనిచేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ రాజ్ డివిజనల్ అభివృద్ధి అధికారి వి.శాంతమణి అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక సమావేశపు హాల్లో శనివారం నిర్వహించారు. ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలోని ఆయా గ్రామానికి చెందిన ఎంపిటిసి సభ్యులు సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో పలువురు సర్పంచులు సభ్యులు మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయని విద్యుత్ అధికారులు పరిష్కరించాలన్నారు. అలాగే కొన్నిచోట్ల లో వోల్టేజ్ ఉందని అక్కడ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఇళ్ల స్థలాలకు సంబంధించి ఏ గ్రామంలో నివాసం ఉండే వారికి ఆ గ్రామంలోని స్థలాలు ఇవ్వాలని, అలా కాకుండా ఐదుగురు వేరే గ్రామస్తులకు తమ గ్రామాల్లో స్థలాలు ఇవ్వడం ఏమిటని రాజంపాలెం గ్రామ సర్పంచ్ కురుకూరి ధనలక్ష్మి, కొవ్వూరుపాడు గ్రామ సర్పంచ్ చిలకా లక్ష్మణస్వామి అధికారులను ప్రశ్నించారు. సమావేశానికి తాహసిల్దార్ రాకపోవడంతో ఈ సమస్యను ఎమ్మెల్యే తలారి వెంకటరావు దృష్టికి తీసుకెళ్లి ఆయన ద్వారా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకు వెళ్దామని ఎంపిపి సత్యనారాయణ అన్నారు. కరిచర్లగూడెం అన్వర్ బాషా మాట్లాడుతూ సచివాలయాల్లో నాయకులకు ఇవ్వవలసిన గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయాలకు ఇచ్చిన రూ.20 లక్షల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని చెప్పడంతో గతంలో చేసిన పనులకి డబ్బులు రాక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, కొత్తగా ఈ పనులు చేపట్టాలంటే కష్టం అని అన్నారు. గ్రామాలలో కుక్కల బెడద అధికంగా ఉందని సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం డివిజనల్ అభివృద్ధి అధికారి శాంతమణి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించి వారు సక్రమంగా వినియోగించుకునేలా చేసుకునేలా చూడాలన్నారు .ప్రభుత్వ గృహాలను సత్వరం నిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపడిఒ ఆర్.శ్రీదేవి, అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, గోపాలపురం పంచాయితీ సర్పంచ్ పైడి శిరీష, సంజీవపురం సర్పంచ్ శ్రీరామమూర్తి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిడిఒ శాంతమణి

ప్రకటన
మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో, కాకినాడ
O.S. No. 973/2020
Between:
గోదావరి మల్టీ క్రెడిట్ మేక్ సొసైటీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్, మెహర్ నగర్, కాకినాడ తరుపున C.E.O. ...వాది
మరియు
తాటికొండ (యార్లగడ్డ) రాణి మరియు ఇతరులు ...ప్రతివాదులు
To,
D5 : యాదల లావణ్య కుమార్, S/o. సత్తిబాబు, వయస్సు 33 సంIIలు, డో.నెం. 16-42-32, ఇందిరా కాలనీ, సాంబమూర్తి నగర్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా.
D6 : యాదల సత్య, W/o. లావణ్య కుమార్, వయస్సు 27 సంIIలు, డో.నెం. 16-42-32 ఇందిరా కాలనీ, సాంబమూర్తి నగర్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా.
పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు ఆర్డరు ప్రకారం సదరు 5వ ప్రతివాది మరియు 6వ ప్రతివాదులకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు 5వ మరియు 6వ ప్రతివాదులు ది. 30-12-2022 తేదీన ఉదయం గం. 10-30 నిIIలకు కోర్టువారి ఎదుట మీరుగాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షము నందు దావా విచారణ జరిపి తీర్మానించబడును అని తెలియజేయబడినది.
(కోర్టువారి ఉత్తర్వులమేరకు)
పి. రామచంద్రరాజు
గెద్దాడ వెంకటేశ్వరరావు
ఆర్. రాజలింగేశ్వరరావు, అడ్వకేట్స్
కాకినాడ. డో.నెం. 65-1-5/1, నరసన్న నగర్, ది.14-12-2022 కాకినాడ. సెల్: 9949722838

ప్రకటన
తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి అర్బన్, రాజేంద్రనగర్, డో.నెం. 51 కాపురస్తులు **కొత్త సత్యనారాయణ గారి కుమారుడు కొత్త నాగ సుబ్రహ్మణ్యేశ్వర్** గారు రాజమండ్రి అర్బన్‌లో ఎ.వి.అప్పారావు రోడ్ కాపురస్తులు మారిశెట్టి చిన్న వీరన్న గారి కుమారుడు మారిశెట్టి వెంకట రామారావు గారి వద్ద నుండి ఆస్తి కొనుగోలు చేయుట నిమిత్తం అగ్రిమెంటు చేసుకొనుటకు నిర్ణయించుకున్నారు. సదరు షెడ్యూలు ఆస్తి ది. 03-2-1994న క్రియ దస్తావేజు **డాక్యుమెంటు నెం. 782/1994** ద్వారా రాజమండ్రి సబ్ రిజిస్ట్రర్‌లో రిజిష్టీ అయి వున్న బుర్రి సత్యనారాయణ మరియు వెంకటేశ్వరరావు గార్ల GPA Holder నుండి కొనుగోలు చేసి గాన ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచుకొను చున్నాము. కావున ఈ క్రింది షెడ్యూలు ఆస్తులపై ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు లేదా ఎటువంటి ఆర్థికపరమైన లావాదేవీలు ఉన్న యెడల 7 దినములలోపు తెలియపరచగలరు.
షెడ్యూలు ఆస్తి
తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబ్ రిజిస్ట్రర్‌లో చేర్చి రాజమండ్రి రూరల్ గాంధీ ప్రకాశంనగర్ పంచాయతి చెంది ప్రస్తుతం రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అద్దెపల్లి కాలనీ డో.నెం. 54-7-7 సమీపం ఆర్.ఎస్. నెం. 248రు పూరా 8.88 ట్లు భూమి శిలానగర్ అను పేరుతో లే-అవుట్ చేయించి ప్లాను దాఖలా ప్లాట్ నెం. 4 ప్లాట్ స్థలంలో తూర్పు దిశ చIIగII 169 స్థలం ముందు హద్దులు. **తూర్పు:** రోడ్ అ. 58లు. **పడమర:** జిగివాది సత్యనారాయణ గారి వగైరాలు యింటి స్థలం - 58లు. **ఉత్తరం:** జైలు పుంత - అ. 26.3లు. **దక్షిణం:** మీ తాలూకా యింటి స్థలం - 26.3లు.
కొత్త నాగ సుబ్రహ్మణ్యేశ్వర్
రాజమండ్రి రాజమండ్రి
15-12-2022 సెల్:9000304500

పెన్షన్ యజమాని భిక్ష కాదు.. హక్కు..

ప్రజాశక్తి-నల్లజర్ల, తాళ్లపూడి

పెన్షన్ అనేది యజమాని ఇచ్చే భిక్ష కాదు హక్కు అని మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఐవి.సత్యం అన్నారు. శనివారం స్థానిక సొసైటీ సమావేశ మందిరంలో నిర్వహించిన పెన్షనర్స్ డేలో ఆయన మాట్లాడుతూ సమగ్ర పెన్షన్ కోసం డిఎస్ నకార సుప్రీంకోర్టులో పిల్ వేసి పెన్షన్ అనేది యజమాని ఇచ్చే భిక్ష కాదు హక్కు అని న్యాయమూర్తి వైవి.చంద్ర చూడ్ తీర్పు ద్వారా సాధించారన్నారు. తొలుత నకారా, వైవి.చంద్రచూడ్ చిత్రాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సీనియర్ పెన్షనర్స్ నెక్కలపూడి పుల్లయ్య, వి.రుక్మిణీదేవిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు మహమ్మద్ అలీ సాహెబ్, మండల కార్యదర్శి ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, కోశాధికారి ప్రభుదాసు, సెక్రటరీ బాలయ్య, సుంకర దత్తు శ్రీరామమూర్తి, ఝాన్సీ పాల్గొన్నారు. పెన్షనర్ల డే సందర్భంగా తాళ్లపూడిలో విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కరువు భత్యం పెంచాలని, 70 సంవత్సరాలు దాటిన విశ్రాంత ఉద్యోగులకు క్వాంటం పెన్షన్ అమలు చేయాలని, డిఎ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు విశ్రాంత ఉద్యోగులు హనుమంతు. బజ్జుల సత్యనారాయణ (హెచ్‌విఎస్) కె.శ్రీరామచంద్రమూర్తి, కె.ఆగ్నేసమ్మలను ఘనంగా సన్మానించారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

పాస్‌పోర్టు పోయినది
కొవ్వూరు, 22వ వార్డుకు చెందిన శిరికొండ బాబురావు కుమారుడు శిరికొండ శ్రీనివాస్ అను నేను ఇండియన్ పాస్‌పోర్ట్ డిపార్ట్మెంట్ నుండి **R2780047 నంబర్‌తో పాస్‌పోర్ట్ పొంది యున్నాను.** ది.13-12-2022వ తేదీన సదరు ఒరిజినల్ పాస్‌పోర్ట్‌ను జిరాక్స్ తీయించుట కొరకు నా ఇంటి వద్ద నుండి మోటార్ బైక్ పై మెయిన్ బజార్‌కు వెళ్ళు చుండగా మార్గ మధ్యలో పడిపోయింది. ఈ పాస్‌పోర్ట్ దొరికిన వారు క్రింది చిరునామాకు సమాచారం ఇప్పించగలరు.
శిరికొండ శ్రీనివాస్,
తండ్రి: బాబురావు, డో.నెం. 3-6-20,
రామాలయం వీధి, బస్ స్టాండ్ రోడ్,
కొవ్వూరు. సెల్: 98853 18998